# జముకుల కథ
## (వరంగల్ బృందం)

తెలంగాణా ప్రాంతంలో జముకుల కథ చెప్పవారికి మంచిగుర్తింపు ఉంది. వీరు గ్రామదేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, మారెమ్మ, మహంకాళీ దుర్గమ్మ, పెద్దమ్మ, ఉప్పలమ్మ మొదలయిన దేవతల కథలు మరియు పరశురాముని కథను చెబుతారు. వీరు జమిడిక, కిన్నెర, జేగంట, డిక్కిలతో కథలు చెబుతారు మరియు పోతురాజు వేషం వేసుకొంటారు. జముక ఇత్తడితో తయారుచేయబడి మేక చర్మముతో ఒకవైపు మూసి, ఆ మేక చర్మానికి ఒకవైపున రంధ్రం చేసి ఆ రంధ్రాన్ని దారంతో బంధించి ఆ దారానికి చిన్న కర్రను చుట్టుకొని వేళ్ల ద్వారా ఈ వాద్యాన్ని మ్రోగించుట జరుగుతుంది. హరిజనులలో కల మాల, మాదిగ ఉపకులస్థులు జముక కథను చెబుతారు. వీరు గ్రామ దేవతగుడిలో పూజారులుగా ఉంటారు. గ్రామంలో అంటువ్యాధులు మరియు జంతువులకు వ్యాధులు రాకుండా ఎల్లమ్మ కథను చెప్పదురు.



వీరు తమ కులచరిత్రకు సంబంధించి మాతాపురాణం మరియు గంటపురాణం చెబుతారు. జముక కథ చెప్పటకు వాయించు వాద్యంగాను (పెద్దజముడిక) మరియు శృతికి (చిన్న జముడిక) కూడా ఉపయోగిస్తారు. ముఖ్య కథకుడు పెద్ద జముకును వంత పాడువారు చిన్న జముకను వాయిస్తారు. ముఖ్య కథకుడు ధోతి, పెద్ద చొక్కా, తలకి పాగా ధరించి నుదురుపై వీభూతి రేఖలు ధరించి రెండు కనుబొమ్మల మధ్య పెద్ద కుంకుమబొట్టు పెట్టుకొంటారు. మిగిలినవారు మామూలు దుస్తులు ధరిస్తారు. వీరు గ్రామదేవతల కథలే కాక కాటంరాజు కథ, బాలనాగమ్మ కథ మరియు హరిశ్చంద్ర కథ మొదలైనవి కూడా చెబుతారు. ఈ జముకు వాద్యం మరియు ఈ వాద్యం